పూజ గదిమంచి బయట కొచ్చిన కృష్ణమూర్తి — మదుట విభూతి రేఖల్లో, వంటిమీద పట్టు వస్త్రాలతో ధగధగా మెరిసి పోతున్నాడు. గదిమంచి బయటకు రాగానే అతను మొట్టమొదట — తన కొత్త సెక్రటరీ వెంకుబాబుని ఆ హాల్లో చూసేడు

వెంకుబాబు చేతిలో ఫైలుంది. అతను కూచున్న సోఫామీదిమంచి లేచి వినయంగా నిలబడ్డాడు.

పూజనుంచి లేవంగానే ఈ వెంకుబాబుని చూడవలసి వచ్చినందుకు మనసులో బాధపడ్డాడు కృష్ణమూర్తి. కానీ, ఆ బాధని వ్యక్తం కానీకుండా, తల వంకిస్తో, దైవ నామస్మరణ చేసుకుంటూనే తన గదిలోకి వెళ్లిపోయేడు

ఆ గది గోడమీద కృష్ణమూర్తి కీ॥ శే॥ తల్లిదండ్రుల ఫొటోలున్నాయి. కృష్ణమూర్తి ఆ ఫొటోల ఎదుట నిలబడి వినయంగా తల వంచేడు. చేతులు రెండూ జోడించేడు కళ్ళు మూసుకున్నాడు. ఆ మూయబడిన కళ్లల్లో తల్లితండ్రులు స్పష్టంగా కనుపించి, తనని దీవించే భంగిమలో నిలబడేంతవరకూ అతను అలాగే వున్నాడు.

మూడు నిమిషాలకుగాని అతనికోరిక తీరింది కాదు. తృప్తిగా కళువిప్పి మళ్లా ఆ ఫోటోలకు చేతులు జోడించి, ఆ తర్వాత భార్యా పిల్లల దగ్గిరికి వెళ్లేడు.

అన్నపూర్ణ చేతిలో హారతి పళ్లెముంది ఆవిడ పూర్ణగర్భిణి కావటాన నిండుగా వుండి, అందంగానూ వుంది ఆవిడ కట్టుకున్న ఖరీదైన జరీ అంచు పట్టుచీర, దానికి సరితూగే రవికతో ఎంతో హుందాగానూ వుంది

హారతి కళ్ళకద్దుకున్నాడు కృష్ణమూర్తి ఆతని మదుట కుంకుమ దిద్దింది అన్నపూర్ణ ఆపైన పళ్లెంలో వుంచిన ప్రసాదాన్ని కృష్ణమూర్తి చేతుల్లో వుంచింది కళ్లకద్దుకుని ప్రసాదం పుచ్చుకున్నాడు కృష్ణమూర్తి

పెదబాబూ, చినబాబూ, బుజ్జీ తలో స్వీటూ తండ్రికి అందించేరు. వాళ్ల ముగ్గుర్నీ ఆప్యాయంగా దగ్గిరికి తీసుకుని, వాళ్లందించిన స్వీట్సు తిన్నాడతను. ఆ పైన ఆ ముగ్గురి బుగ్గల్ని నిమిరి ముద్దాడేడు చివరివంతుగా భార్యవేపు తిరిగి కళ్లతో తన కోరికను తెలీజేసేడు అన్నపూర్ణ కళ్ళు ఆనందంతో మెరిసేయి. భర్త కోరికను గమనించి, సిగ్గుపడి, అక్కణ్ణుంచి గబుక్కున వెళ్లిపోయింది

కృష్ణమూర్తి దుస్తులు మార్చుకున్నాడు బుజ్జిని ఎత్తుకుని హాల్లోకి వచ్చేడు హాల్లో వెంకుబాబు యింకా నిలబడే వున్నాడు. కొడుకు నెత్తుకుని వస్తూన్న కృష్ణమూర్తిని ఆనందంగా చూస్తో, తృప్తిగా అన్నాడు వెంకుబాబు

'మెనీహాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే సర్ !'

> **ఆంధ్ర పచిత్ర వారపత్రిక**
> **1971 అక్టోబర్ 22**
> **పంచిక మంచి**

'థేంక్యూ కూచోండి !' అన్నాడు కృష్ణమూర్తి కూచుంటూ

వెంకుబాబు కృష్ణమూర్తి ఎదట సోఫాలో వొద్దికగా కూచున్నారు కృష్ణమూర్తి సంతకాలు చేయవలసిన చెక్కుల్ని ఫైల్లోంచి తీసి టీపాయ్‌మీద వుంచేడు.

బుజ్జిని గుండెలకు హత్తుకుంటో అన్నాడు కృష్ణమూర్తి.

'వారం రోజుల్నుంచీ రెస్ట్ లేకుండా తిరుగుతున్నాను టూ మెనీ ఫ్లైట్స్ ! ఇవేళ బొంబాయిలో వుండాల్సింది ముఖర్జీ ఎంత ప్రాధేయపడుతున్నా అతన్ని కాదని ఒప్పించి వచ్చేసేను ఎందుకో తెలుసాండీ !— నా భార్యా పిల్లల మధ్య చేసుకోబోయే ఈ పుట్టింరోజు పండగ— బొంబాయిలో నా 'స్టే' కంటే చాలా ముఖ్యమని నా ఉద్దేశం అదే ముఖర్జీతో కూడా అన్నాను సెంటిమెంట్సంటాడు ముఖర్జీ ! (కృష్ణమూర్తి చిరునవ్వు నవ్వేడు బుజ్జిని ప్రేమగా ముద్దు పెట్టుకున్నాడు రెండేళ్ల బుజ్జీ తండ్రిని తిరిగి ముద్దు పెట్టుకున్నాడు) సీ దిస్ స్వీట్ కిస్ ! హౌ కాస్ట్లీ ఇటీజ్ ! ఇవేం తెలీవు ముఖర్జీకి చెప్పినా అర్థం చేసుకోలేదు. పూర్ ఫెలో ! సో మిస్టర్ బాబూ ! ఇవాళంతా నేను నా పిల్లల్తో ఆడుకుంటాను చెక్కులు తీసుకుని ఆఫీసుకి వెళ్లిపొండి. సాయంత్రం అయిదు ఆ ప్రాంతాలలో ఆఫీసు కొస్తాను. ఐ విల్ సైన్ దెమ్ దేర్ !'

తాను చెప్పదలుచుకున్నదేదో స్పష్టంగా

పవన చక్రిక

—డాక్టర్ దాశరథి

గగన పూత్కృత వాయువీచిక
జగమునూ యెలలూపు చున్నది,
పవన చక్రిక తిరుగుచున్నది
జవన హయమై దుముకుచున్నది

నీలనీరద దుకూలాంచల
కేళిలో తన భాగమేమో
తెలిసికొనుటకు మాటిమాటికి
దివికి లంగలు వేయుచున్నది

భూమిలోగల జలము తోడి ధ
రా మ తల్లికి 'లాల' పోయగ
గగనతలమున అలలు రేగే
గాలితో ఆటాడు చున్నది

ఎవరి సాయము లేక తిరుగును
ఎవరి అనుమతి లేక ఆగును,
అవని పదములపైన నిక్కుచు
ఆకసమునే అంటజూచును

పవన చక్రిక వంటిదే ఈ
అవనిపై మానవుని జీవిక,
గాలి లేనిది బ్రతుక జాలదు!
కాంచనముపై ఆశ వీడదు!!

చెప్పి, తిరిగి బుజ్జితో ఆడుకుంటున్నాడు, కృష్ణమూర్తి వెంకుబాబు ఫైలు సర్దుకుని లేచి నించున్నాడు వస్తానని చెప్పేందుకు నోరు తెరవబోయేడు కానీ, కృష్ణమూర్తి బుజ్జి ఆటల్లోపడి సర్వస్వాన్నీ మరచినట్టున్నాడు కృష్ణమూర్తి వళ్ళో కూచున్న బుజ్జి, కృష్ణమూర్తి మెళ్ళో మెరుస్తున్న బంగారుగొలుసునీ, దానికున్న వేణుగోపాల కృష్ణుని బొమ్మనీ చేత్తో తాకుతూ ఆడుకుంటున్నాడు వాడి ఆటల్ని చాలా శ్రద్ధగా గమనిస్తున్నాడు కృష్ణమూర్తి

వెంకుబాబు పరవశుడయ్యేడు దేవునిపట్లా దేవాలయంలాటి ఇంటిపట్లా, భార్యా పిల్లల పట్లా, కృష్ణమూర్తికిగల శ్రద్ధాసక్తులకు వెంకుబాబు పూర్తిగా పరవశుడయ్యేడు తాను కూడా వెంటనే పెళ్ళాడి, పిల్లల్ని కనేసి వాళ్ళ నెత్తుకుని, తీరుబడిగా వాళ్ళతో ఆడుకుంటో కాలక్షేపం చేయాలని— క్షణంలో వెంకుబాబుకి కోరిక కలిగింది ఆ కోరిక నుంచి ఆ కలలనుంచి

పాలు

అతను దూరం కాకమునుపే కృష్ణమూర్తి గొంతు వినిపించింది—

'నాతో యింకా ఏదైనా పనుందా బాబూ?'

వెంకుబాబు తొట్రుపడ్డాడు తన కోరికకీ, కలలకీ సిగ్గుపడ్డాడు ఏం లేదని, వెళ్లొస్తానని పొడిపొడిగా అనేసి అక్కడ్నుంచి నెమ్మదిగా కదిలి బయటపడ్డాడు

వెంకబాబు వెళ్లిపోయిం తర్వాత కృష్ణమూర్తి వంట గదిలోకి తొంగిచూస్తో భార్యని హెచ్చరించేడు—

'అన్నపూర్ణా! ఇంకా గుడి కెళ్ళవలసిన పనుంది కాఫీ ఏర్పాట్లు చూచి తొరగా తెములు వేళవుతోంది!'

'ఇదుగో క్షణం!' అన్నదామె వంట గదిలోంచి

* * *

వేణుగోపాలస్వామివారి ఆలయం దగ్గిర కారు ఆగింది బుజ్జీని ఎత్తుకుని ముందుగా కృష్ణమూర్తి దిగేడు పెదబాబూ, చినబాబూ కారునుంచి దుముకుతున్నప్పుడు— ఆదుర్దాగా వాళ్లని సుందలించేడు కృష్ణమూర్తి

'నెమ్మదిగా దిగండ్రా ఫూల్స్!'

అన్నపూర్ణ దిగేందుకు ఇబ్బంది పడుతోంది ఆమె ఇబ్బంది పడుతూంటే కృష్ణమూర్తి మనస్సు చివుక్కుమంది మరుక్షణమే, అతన్లో ఆనందంతో కూడిన గర్వం ఉప్పొంగి పొర్లింది బుజ్జీని డ్రైవరికిచ్చి, అన్నపూర్ణ దిగేందుకు కృష్ణమూర్తి సాయపడ్డాడు

ఆమె కారు దిగుతున్నప్పుడు మనసారా వేణుగోపాలస్వామిని తలుచుకున్నాడు —

'ముగ్గురూ మగబిడ్డల్నే యిచ్చేవు ఈ తడవకైనా చక్కటి ఆడపిల్లనిచ్చి మా ముచ్చట తీర్చే భారం నీదే స్వామీ!''

— సతీ సుత సమేతంగా ఆలయం ప్రవేశించిన కృష్ణమూర్తిని అల్లంత దూరాన్నుంచే చూచిన పూజారులు ఎదురొచ్చి సాదరంగా ఆహ్వానించేరు. పేరు పేరునా వాళ్ల క్షేమ సమాచారములు కనుక్కున్నాడు కృష్ణమూర్తి అతని తండ్రిగారే ఈ ఆలయాన్ని కట్టించేరు ఆ మాటకొస్తే గుళ్ళూ గోపురాలూ, ధర్మసత్రాలూ వారెన్నో కట్టించి పుణ్యం దక్కించుకోవడమే గాకుండా—ప్రజానీకంలో మంచి పేరు ప్రతిష్ఠలు కూడా సంపాయించుకున్నారు

తండ్రికి తగ్గ కొడుకు ఈ కృష్ణమూర్తి తండ్రి ఆర్జించిన ఆస్తినీ, పేరు ప్రతిష్ఠలకూ ఏ విధమైన భంగమూ కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు లయన్స్ క్లబ్‌లో సింహమై, పురప్రముఖుల్లో ముఖ్యుడై తనకు తోచిన దాన ధర్మాలు తామూ చేస్తూనే వున్నాడు.

దేవుని ఎదుట భార్యా పిల్లల్తో వినమ్రంగా నిలబడి వున్నాడు కృష్ణమూర్తి పూజారులు మంత్రోచ్చారణ చేస్తున్నప్పుడు జై గంట మోగించి చేతులు జోడించేడు కళ్లు మూసుకుని వేణుగోపాలస్వామిని మనసారా స్మరించేడు మంత్రోచ్చారణతోపాటు తన చెవి కింపుగా ఎక్కడ్నుంచో కమ్మగా వేణునాదం వినిపిస్తోంది అతని శరీరం యావత్తూ పరవశంతో జలదరించింది సాక్షాత్తు, ఆ వేణుగోపాలుడు తన ఎదుట అలవోకగా నవ్వుతూ ప్రత్యక్షమయ్యేడు ఆ పరమాత్ముని చేతుల్లో అపరంజి బొమ్మలాటి పసిపాప బోసి నవ్వుల్ని కురిపిస్తోంది కృష్ణమూర్తిని ఆకర్షించింది. చేతులు జాపేడు కృష్ణమూర్తి పరమాత్మ ఆ పసిపాపని కృష్ణమూర్తి చేతుల్లో వుంచేడు

మంత్రోచ్చారణ ముగిసింది జై గంట వినిపిస్తోంది. కళ్లు విప్పిచూసేడు కృష్ణమూర్తి పూజాద్రవ్యాలతో నిండిన హారతి పళ్లెం తన కళ్ళముందున్నది తృప్తిగా హారతిని కళ్లకద్దుకున్నాడు కృష్ణమూర్తి

'బాబుగారి దర్శనం ఈ మధ్య బొత్తిగా కరువైపోయింది' అన్నాడు పూజారి

కృష్ణమూర్తి చిరునవ్వునే జవాబుగా చెప్పి, బుజ్జి చేతి ద్వారా అయిదుపాయిల కాగితాన్ని పూజారి కిప్పించేడు పూజారి ఆ చిన్న పచ్చ కాగితాన్ని పుచ్చుకున్నాడు భార్యా పిల్లల్తో కారు వేపు కదిలేడు కృష్ణమూర్తి (ఇంకావుంది)

చలం స్మృతి

(24 వ పేజీ తరువాయి)

వెళ్లి, యిద్దరూ ఎంతో ఆప్యాయంగా కలుసుకున్నట్లు తెలుస్తోంది

చలంగారు వ్యక్తిగా సింపుల్ ఎండ్ స్ట్రెయిట్ కాదనే నా అభిప్రాయం గడుసుదనమూ, పోస్ ఎండ్ మాస్కు ఉండేవి వాటిని తొలగించబోతే తియ్యని మాటలతో, ప్రేమాదరణలతో అడ్డుకునేవాడు కాని లౌకిక ప్రయోజనాలకూ, డబ్బూ అధికారం కోసం మాత్రం ఉపయోగించినవి కావవి కేవలం వ్యక్తిగా ఆకర్షణకు ఉపయోగించాయి వాటిని ఆయన వదలుకొనే సాధనలో 1962 ప్రళయ సంరంభం ఒక మలుపు చలం అటుపైన లోకాన్ని తన చుట్టూ ఆకర్షించే ప్రయత్నం మానివేశాడు! అది ఈశ్వరుడు చలంమీదవేసిన ప్రాక్టికల్ జోక్ అనీ, తద్వారా చలం మరో మెట్టు పైకి వెళ్లగలిగాడనీ భావిస్తాను నేను రచయితగా ఆయన పుస్తకాల్లో మాత్రం ఆ పర్సనాలిటీ మాస్కు లోకాన్ని తికమక పెడుతూనే ఉంటుంది ఎప్పటికీ చలం వివాదాస్పద రచయితగా జీవిస్తూనే ఉంటాడు



సాయంత్రం అయిదుగంటల ప్రాంతాల కృష్ణమూర్తి కారు అతని ఆఫీసు ఎదుట ఆగింది. కృష్ణమూర్తి కారు దిగి ఆఫీసు గదిలోకి నడిచేడు. ఆఫీసు గదిముందు బల్లమీద కూర్చున్న ప్యూన్ వెంకటస్వామి వినయంగా లేచి నించున్నాడు. గదిలోకి అడుగుపెడుతూ 'వెంకుబాబుగార్ని పిలు' అన్నాడు కృష్ణమూర్తి.

ఎయిర్ కండిషన్ గదిలో తన సీటుకి ఎదురుగా కూచుని శ్రద్ధగా పేపరు చదువుకుంటున్న మిత్రుడ్ని వెనకనుంచి చూచి పోల్చుకున్నాడు. తన సీటు దగ్గరికి వెడుతూ అతనో్త అన్నాడు –

'ఎప్పుడొచ్చేవురా శేషు ! వచ్చేవాడివి తిన్నగా యింటికే రాకపోయేవా ?'

శేషు వెంటనే జవాబు చెప్పలేదు. కృష్ణమూర్తి కూచున్న తర్వాత, ఇద్దరూ సిగరెట్లు ముట్టించుకున్నారు. అగ్గిపుల్లను ఆర్పేస్తూ అన్నాడు శేషు –

'బెంగుళూరునుంచి ఉదయమే వచ్చేన్రా ! మధ్యాన్నమంతా నిద్రతోనే సరిపోయింది. నిద్ర లేచి ఆఫీసుకి ఫోన్ చేసేను. నువ్విక్కడికి వచ్చే వేళయిందని నీ సెక్రటరీ చెప్పేడు. నువ్విక్కడికి రావడానికి సరిగ్గా మూడు నిమిషాల క్రితం నేనిక్కడకి వచ్చేను. అన్నట్టు, ఇవాళ నీ పుట్టిన రోజటగా –'

'అవును ఇవాళ్తో ముప్ఫై అయిదు పూర్తయ్యేయి. ముసలాడ్ని అవుతున్నాను గదూ?'

'అప్పుడే ?'

(గత సంచిక తరువాయి)

'మనిషి బతికే సగటు కాలంలో సగం దాటిపోయేనుగదా !'

'ఇప్పుడు సగటు లెక్కలు చెప్పి బోర్ కొట్టొద్దు. మంచి ప్రోగ్రాం ఏర్పాటు చేయి. నీ బర్త్‌డేని అందంగా సెలిబ్రేట్ చేసుకుందాం. అన్నట్టు, మరిచేను. రాఘవగాడిక్కూడా ఫోన్ చేసి చెప్పు. లేకపోతే ఏడ్చిపోతాడు ఫూల్! ఏదీ... ఆ ఫోనిలా తగలెయ్ ... నేనే వాడిని పిలుస్తాను' అంటూనే ఫోనందుకున్నాడు శేషు. డయల్ చేసేడు.

వెంకుబాబు ఫైల్‌తో లోపలికొచ్చేడు. అతని దగ్గరున్న చెక్కుల్ని తీసుకుంటో అన్నాడు కృష్ణమూర్తి –

'బాపూజీ అనాధాశ్రమానికి వెయ్యిన్నూట పదహార్లకి చెక్కు రాయండి. నా చారిటీ ఎకౌంట్ నుంచి డ్రా చేయండి.'

వెంకుబాబు తలూపేడు. రాఘవతో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు శేషు. రెండు చెక్కుల్ని సంతకం చేయడం పూర్తిచేసి హాయిగా నవ్వేస్తూ వెంకుబాబుతో మళ్లీ అన్నాడు కృష్ణమూర్తి –

'నా బర్త్‌డే నా కంటె ఎక్కువగా జ్ఞాపకం వుంటుంది, బాపూజీ అనాధాశ్రమం సెక్రటరీకి. నేనెక్కడ మరిచిపోయేనో అని మధ్యాన్నం ఫోన్ చేసి గుర్తుచేసేరాయన. ప్రతి బర్త్‌డేకి నాకు తోచింది వాళ్లకి యివ్వడం నా కలవాటు. ఈ పని పూర్తయిన తర్వాత వాళ్లకో చెక్కు రాసి పట్టుకురండి.'

'అలాగేనండి' అన్నాడు వెంకుబాబు.

ఫోన్‌లో రాఘవతో ఏం మాట్లాడుతున్నాడోగాని అవతల్నుంచి వినిపించే ప్రతి మాటకీ అలాగే, ఆలాగే అంటూ బదులు చెబుతున్నాడు శేషు. చివరికి విసుగుపుట్టింది కాబోలు ఫోన్ కృష్ణమూర్తికిచ్చి వూరుకున్నాడు.

ఫోన్లో రాఘవని వింటూ, మందహాసంతో తలూపుతూ చెక్కులు సంతకం చేస్తున్నాడు. కృష్ణమూర్తి. అటు ఫోన్‌లో వ్యవహారమూ, ఇటు చెక్కుల పని రెండూ ఒకేసారి పూర్తయ్యేయి. చెక్కులు తీసుకుని వెంకుబాబు వెళ్లబోతుండగా అతన్ని ఆపి అడిగేడు కృష్ణమూర్తి –

'అన్నట్టు – మీకివాళ్లేమైనా అర్జంటు పనులున్నాయా బాబూ ?'

'లేవండి' అన్నాడు వెంకుబాబు.

'దట్స్‌గుడ్ ! అయితే ఇవాళంతా మీరు మాకూడనే వుండిపోతారు. అనాధాశ్రమం చెక్కు పూర్తిచేసి తీసుకొస్తే సంతకం చేస్తాను. దాన్ని వెంకటస్వామికిచ్చి పంపించండి. ఆ తర్వాత మాతోపాటు వచ్చేయండి. ఒ.కే ?'

'అలాగే సార్ !' అని ఆ గది వొదిలేసి వచ్చేసేడు వెంకుబాబు.

వెంకుబాబుకివాళంతా చాలా ఆనందంగా వుంది. అదృష్టవశాత్తూ తనకి జే.కె. అండ్ కంపెనీలో ఉద్యోగం దొరికిందని అతనివాళ్ల



పాలు

చాలా తడవలనుకున్నాడు. జె. కె. ఇలా నిండుగా, హుందాగావుండగలుగుతున్నాడంటే దానికి కారణం అతనికున్న సిరిసంపద లెక్కలేకాదు. సిరిసంపదలు పుష్కలంగా వున్న ఎంతమంది ధనికులు జే. కె. లాగా వుండగలుగుతున్నారు! ఎందరు హుందాగా వున్నారు? మనిషికి అరుదైన దైవత్వం ఈ జే. కె. లో వుంది. అందుచేతనే అతనంత నిర్మలంగా వుండగలుగుతున్నాడు — అని కూడా వెంకుబాబు అనుకున్నాడు.

బాపూజీ అనాథాశ్రమం సెక్రటరీ పేరున అందంగా రాసేడు చెక్కుని. వెయ్యిన్నూట పదహార్లు రాస్తున్నప్పుడు వెంకుబాబు మనసారా ఆనందించేడు.

వెంకుబాబుకి కూడా 'నా' అన్నవాళ్లు లేరు. ఆశ్రమంలోనే పెరిగి పెద్దవాడయ్యేడు. దేశంలో దానధర్మాల ఉనికివల్ల అతను చదువుకుని యోగ్యుడయ్యేడు. ఈ జే. కె. లాంటి దాన కర్ణులూ, బాపూజీ అనాథాశ్రమం లాంటి ఆశ్రయాలూ లేకపోతే తన గతేమయ్యేది?

'వెయ్యేళ్లు వర్ధిల్లండి బాస్! మీ సిరి సంపదలు, మీ భార్యా పిల్లల్తోపాటు కలకాలం సుఖంగా వుండి — అభాగ్యులకూ, నిరుపేదలకూ సాయపడండి' అనుకున్నాడతను.

చెక్కు రాయడం పూర్తయింతర్వాత, జే. కే. గదిలోకి వెళ్లేడు వెంకుబాబు — చెక్కుతోసహా. అప్పటికే ఆ గదిలోకి రాఘవ వచ్చి కూచున్నాడు. ఛలోక్తులు విసురుతూ మిత్రులిద్దర్తోనూ ఆనందంగావున్నాడు కృష్ణమూర్తి. వెంకుబాబు రావడం చూచి మాటలాపేసేడు. అతను తెచ్చిన చెక్కుమీద సంతకం చేసి, చెక్కుని వెంకుబాబు కిస్తూ అన్నాడు —

'మా ఫ్రెండ్సిద్దరూ రెడీగా వున్నారు. మీదే ఆలస్యం. ప్లీజ్... తొరగా తెమిలి రండి.'

* * *

ఊరికి దూరంగా సముద్రముంది. ఆ బీచ్‌లో అత్యాధునిక వసతులుగల చక్కటి రహదారి బంగళా వుంది. ఆ బంగళాను చేరుకున్నాడు కృష్ణమూర్తి — మిత్రులిద్దరూ, వెంకుబాబులతో.

రహదారి బంగళాలో ఆ రాత్రి కృష్ణమూర్తి బర్త్‌డే చాలా సరదాగా సెలిబ్రేట్ చేసుకోడం ప్రారంభించేరు.

విదేశీ విస్కీ సీసాలు ఆరున్నాయి. స్వదేశీ దినుసులు వాటికి జత చేసేరు. ఒక సీసాను స్వహస్తాలతో ఊడదీసేడు కృష్ణమూర్తి. మిత్రులిద్దరి గ్లాసుల్లోనూ పోసి, తన గ్లాసులోనూ పోసుకుని, వెంకుబాబు గ్లాసులో పోయబోతుండగా — వెంకుబాబు చెయ్యడ్డంపెట్టి, 'అలవాటు లేదు క్షమించండి' అన్నాడు.

వెంకుబాబు తాగనందుకు రాఘవ్ విసుక్కున్నాడు. కానీ, గ్లాసెత్తి ఒక గుటక గొంతులో పోసుకోడంతోటే — తాగడం అలవాటు లేని వెంకుబాబుని చాలా మెచ్చుకున్నాడు. కనీసం, దగ్గరుండి తమ గ్లాసులకైనా నింపే కార్యక్రమం ప్రారంభించమని కోరేడు.

పొట్టితనం

పొట్టివాడికి
పుట్టెడు బుద్ధులు!
పొట్టి వరి వంగడాలకు
రాలుబడి ఎక్కువ —
పొట్టివాడు లాల్‌బహదూర్
గట్టివాడనిపించుకున్నాడు,
వామనావతారం
జగత్ప్రసిద్ధం
కనుక —
పొట్టి కవితలను
గట్టివనడం మంచిది!

— పైడిపాటి సుబ్బరామశాస్త్రి

కృష్ణమూర్తి కూడా అదే అన్నాడు!

నిలువెల్లా కంపించిపోయేడు వెంకుబాబు. ఇంత మంచి మనిషికి ఈ క్షుద్రమైన అలవాటు ఎందుకు అంటుకుందోనని అతను బాధపడ్డాడు.

మత్తులోనున్న మనిషి సంస్కారానికి దూరమవుతాడని అతని భయం! కృష్ణమూర్తికి సెక్రటరీగా వున్నందుకు అతను సిగ్గు పడటంలేదు గానీ, విస్కీని ఆ మూడు గ్లాసుల్లో తన చేత్తో పోసేటందుకు మాత్రం అతను అల్లాడిపోతున్నాడు. అయితే, అతన్నెవరూ పట్టించుకునే స్థితిలో లేరు.

— మూడు సీసాలు పూర్తయింతర్వాత వాళ్ళకి మరొక తాజా కొత్త కోరిక కలిగింది. శేషు బయటపడిపోయేడు. కృష్ణమూర్తిని అడిగేడు —

'అన్నట్లోరేయ్! గంగాభవాని యిప్పుడిక్కడ మన మధ్య వుండివుంటె ఎలాగుంటాదంటావ్?'

'మజాగా వుండి, మజా మజాగా వుంటుం దుంటుంది' సమాధానం చెప్పింది మాత్రం రాఘవ.

'కాని, ఇక్కడలేదు. బొంబాయిలో ముఖర్జీ దగ్గిరికెళ్లిపోయింది. ప్రస్తుతం దాన్ని వాడు వాడుకుంటున్నాడు.' అన్నాడు కృష్ణమూర్తి.

వెంకుబాబుకి కృష్ణమూర్తి మాటలు కటువుగా, రోతగా వినిపించేయి. మనిషి పడిపోవడం ప్రారంభిస్తే — అతనెంతవరకూ పడిపోతాడో వూహించడం కష్టమనిగూడా తోచింది. ఆ పడిపోవడం కళ్ళారా చూచే దానికంటె (కృష్ణమూర్తి అనుమతిస్తే) ఆ గదినుంచి పారిపోవాలనుకుంటున్నాడు.

'అంత వుపకారం చేసేవ్ గదా, అది నిన్నెట్లా మరిచిపోయింది?' శేషు అడిగాడు.

'నన్ను మరిచిపోయిందని ఎవడన్నాడోయ్? ముఖర్జీ ప్రస్తుతం దాన్ని వుంచుకున్నాడని అన్నానంతే!' అన్నాడు కృష్ణమూర్తి.

'ఎలాగైనా నీది మా చెడ్డ లీగల్ బుర్రరా కిష్టుడూ! మరి... నీ రెండో ఖాతా మమత అడ్రస్సేమిటి? ఈ వూళ్లోనే వుందా? లేకపోతే మరో చెటర్జీగాడు ఎగరేసుకుపోయేడా?'

రాఘవ నిగ్గదీసి అడిగినప్పుడు కృష్ణమూర్తి సమాధానం ఏం చెబుతాడోనని శేషు కుతూహలంగా వున్నప్పుడు కృష్ణమూర్తి నీళ్లు నమిలేసేడు.

కాసేపు నిశ్శబ్దానంతరం 'ఆత్మహత్య చేసుకుంది. కారణాలు అడగొద్దు' అన్నాడు.

వెంకుబాబుకి భయం (మళ్ళా) వేసింది. కృష్ణమూర్తి తాలూకు కుటుంబం గుర్తుకొచ్చింది. అన్నపూర్ణలాటి అన్నపూర్ణమ్మ, ముత్యాల్లాటి ఆవిడ ముగ్గురు బిడ్డలూ జ్ఞాపకంరాగా అతను వణికిపోయేడు.

'మిజర్‌బుల్... టూ మిజర్‌బుల్ ఇటీజ్! అయితే ఇప్పుడిక్కడికొచ్చే ఆడగాలే వూళ్లో లేనా ఏంట్రా?' అడిగేడు శేషు.

'ఎందుకు లేదు! ఈ వూళ్లోనే వుంది. ఎంతో అందమైంది. అణకువగా వుండి చెప్పేది శ్రద్ధగా వింటుంది... నీలవేణి!' అన్నాడు కృష్ణమూర్తి.

'దణ్ణం పెడతానొరేయ్... బాబ్బాబు దాన్నిక్కడికి పిలిపించు వెంటనే...' ప్రాధేయపడ్డాడు రాఘవ.

'డేం నీలవేణి! ఇటీజ్ బోర్!... అది బాలింతరాలా!' బాధగా అన్నాడు శేషు.

'ఎప్పుడు? ఎనిమిది నెలల క్రితం! ఇప్పుడా టెక్నికల్ దోషాలేమీ వుండవు' కృష్ణమూర్తి సముదాయించేడు.

గ్లాసుల్లో విస్కీనిపోస్తూ విన్నాడు వెంకుబాబు. కృష్ణమూర్తి ఇప్పుడతనికి దేవుళ్లాగా కనుపించడం లేదు. మనిషిలా గానూ కాకుండా పచ్చి నెత్తురుతాగే రాక్షసపీనుగులా కనుపిస్తున్నాడు. మళ్ళా కృష్ణమూర్తి కుటుంబసభ్యులు గుర్తుకురాగా వెంకుబాబు కళ్లల్లో నీళ్లు తిరిగేయి.

'ఆలస్యం తగదొరేయ్... వెంటనే తొరగా పిలిపించు... మందైపోతోంది ఆనక ఇబ్బంది పడిపోవాలి...తొరగా పిలిపించు.' అన్నాడు రాఘవ.

కృష్ణమూర్తి వెంకుబాబుని చూసేడు.

'మిస్టర్ బాబూ!... నీకు నీలూ తెలుసా? మిస్ నీలవేణి... తెలుసా?'

'నాకు తెలీదుసార్!'

'డేం నాన్‌సెన్స్... తనేం స్క్రెటరీ సెండ్ హిమ్‌పుట్!' శేషు కేకలుపెట్టేడు.

వెంకుబాబుకి కోపం వచ్చింది. కానీ దాచేసుకున్నాడు. ఇంత విశాలమైన ప్రపంచంలో ఒకానొక వేశ్య, నీలవేణి తెలీకపోతే స్క్రెటరీ పదవికే భంగమా? మనిషి ఉన్మాదుడవుతున్నప్పుడు ఇలాంటి అపశ్రుతులే వినిపిస్తాయని వెంకుబాబు అనుకుని కోపాన్ని దిగమింగుకున్నాడు.

'నీకు తెలీకపోతే...నా డ్రైవర్‌కి తెలుసు.. గో విత్ ది కార్! హి విల్ టేక్యూ టు నీలవేణి! నేను రమ్మన్నానని చెప్పు... నోరెత్తకుండా వస్తుంది...అసలు, నా కారునిచూస్తేనే చాలు... ఎగిరి గంతేసి కూచుంటుంది... గో మేన్! గో ...' కృష్ణమూర్తి మధ్య మధ్య కళ్లు మూసుకుంటో తాను చెప్పదలుచుకున్నదంతా చెప్పేసేడు.

పుట్టెడు దిగులుతో వెంకుబాబు రహదారి బంగళాను వదిలేడు. రేపు ఉద్యోగమే వదిలేసేయాలని నిర్ణయించుకున్నాడు.

* * *

నీలవేణి ముగ్గురు మిత్రులమధ్య చాలా విలాసంగా కూచుని వుంది. ఆమె ముందు ఒక గ్లాసు నుంచేడు కృష్ణమూర్తి. వెంకుబాబు వేపు చూసేడు.

వణుకుతున్న చేతుల్తో ఆ గ్లాసులో కూడా విస్కీని పోసేడు వెంకుబాబు. నీలవేణి వెకిలిగా నవ్వింది. నవ్వి ఆ గ్లాసునెత్తి ముగ్గురిమిత్రులకు జైకొట్టింది. ఒకే ఒక్క గుటకలో సగంగ్లాసుని పూర్తిచేసి గొంతు తడుపుకుంది.

వెంకుబాబు ఆశ్చర్యపోయేడు. దేవుడు ఈ స్త్రీకి ఇంత అందాన్నీ సొగసునీ ప్రసాదించి— దురలవాట్లను కూడా ఎందుకు జత చేసేడని వాపోయేడు.

మిత్రులు ముగ్గురూ నీలవేణి చొరవకి హర్షం వెలిబుచ్చేరు. ఆడదంటే అంత దమ్ముతో వుండాలన్నారు. స్వచ్ఛమైన ఆడది నీలవేణి ఒకర్తేనని అన్నారు. ఆడది నీలవేణిలాగా వుండకపోతే మగవాడనేకమైన ఈతిబాధల్లో యిరుక్కుంటాడనీ అన్నారు. ఇంకా ఆ బాపతు పలుకులే చాలా చాలా అన్నారు.

వెంకుబాబుకి అప్పుడు అన్నపూర్ణమ్మ గుర్తుకు వచ్చింది. అందువల్ల. ఇక్కడి గుంపు మీద రోత కలిగింది.

'నాకు మందక్కర్లేదు ఫ్రండ్! నీలు కావాలి.. నా ప్రియమైన నీలూ కావాలి నా నీలుని నాకిచ్చేయండి' మత్తుగా అంటున్నాడు రాఘవ.

'అలాగే' అన్నాడు శేషు.

'నో!...ముందు నాక్కావాలి ఆ తర్వాతనే మీరు...ఏది రైటో కావలిస్తే నా నీలునే అడగండి' అంటున్నాడు కృష్ణమూర్తి.

రాఘవ నీలుని అడిగేందుకు సిద్ధమయ్యేడు.

అంతలో...

ఎక్కడ్నుంచో ఏడుపు వినిపించింది, పసిపిల్ల ఏడుస్తోంది. డ్రైవరు పెద్ద గొంతుతో సముదాయిస్తున్నాడు. అయినా, ఏడుపు ఆగడం లేదు. గుక్కతిప్పుకోకుండా ఏడుస్తోంది. కృష్ణమూర్తికి చిరాకనిపించింది. నీలవేణివేపు కోపంగా చూస్తో అడిగేడు —

'ఎవరది ఏడ్చేది?'

నీలవేణి కంగారుగా లేచి నించుంది. రాఘవ ఆమె చేతిని గుంజి కూచోపెట్టేడు. నీలవేణి అన్నది...

'నా పిల్ల!'





'నీ పిల్ల ? ఎందుకు తెచ్చేవ్ ? ... నిన్ను రమ్మని ఖబురంపేనేగానీ ... నీ పిల్లా జెల్లాని తీసుకు రమ్మనలేదే ?' అన్నాడు కృష్ణమూర్తి.

నీలవేణి బిక్కు బిక్కుగా సమాధాన మిచ్చింది—

'మీకు చూపిద్దామని తీసుకొచ్చేను.'

'ఇప్పుడెందుకా ముచ్చట ?' కోపంగా అరిచేడు కృష్ణమూర్తి.

'అది మనపిల్లండి !' అన్నదామె.

...మాటకి మిత్రులిద్దరూ పక పకా నవ్వేసేరు.

'స్టాపిట్ ! స్టాప్ ది నాన్‌సెన్స్' కృష్ణమూర్తి గట్టిగా అరిచేడు.

నవ్వు లాగిపోయేయి.

'ఎవరైనా నవ్వేరా మీ ప్రాణాలుతీస్తాను. నీలూ ! నువ్వేం మాట్లాడుతున్నావో వొళ్ళు తెలిసే మాట్లాడుతున్నావా ? డొక్క చీరేస్తాను జాగ్రత్త ! మన పిల్లట—మన పిల్ల ! కావలిస్తే డబ్బడుగు. నా దగ్గిరది చాలా వుంది. దానం చేస్తాను. నా యిష్టమొచ్చినంత దానం చేస్తాను. డబ్బుకి కక్కుర్తిపడే ముండవి ... మన పిల్లట — మన పిల్ల ! బజారు పిల్లని నా పిల్లన్నావంటె నీ నాలిక తెగ్గోస్తా ! బి కేర్‌ఫుల్ ! ... బాబూ, నువ్వెళ్ళి ఆ పిల్ల నోరు నొక్కేయ్ ...' అన్నాడు కృష్ణమూర్తి.

నీలవేణి గభాలున లేచి నించున్నది.

'వొద్దొద్దు, పసిపిల్ల నోరు నొక్కి పాపం మూట కట్టుకోవద్దు. అది పాలకోసం ఏడుస్తోంది. నన్నెళ్ళనీండి. దానికి పాలిచ్చి వస్తాను.' అంటోంది నీలవేణి.

రాఘవా, శేషూ కలిపి ఆమెను కూచోపెట్టేసేరు !

'నో ... నో ... నువ్వెళ్ళిపోతే మేం చచ్చిపోతాం. ఇదికూడా పాపమే ... బాబూ... పాలు బాబిస్తాడు. బాబూ, బయటికెళ్ళి పిల్లకి పాలివ్వు గో...' అన్నాడు రాఘవ.

'పిల్లను తెచ్చింది చాలక దాన్ని ఏడిపించి పాలిచ్చి ముచ్చట తీర్చుకుంటావా ?

పాలు

యూ బ్లడీ బిచ్! ఐవిల్ పనిష్‌యూ !' బాబూ, ఆ ఖాళీసీసా అందుకో' అన్నాడు కృష్ణమూర్తి.

బాబు సీసా తీసుకోలేదు.

'బాబూ !' అరిచేడతను.

బయట పసిపిల్ల ఏడుస్తునే వుంది. వెంకుబాబుకి కృష్ణమూర్తి పిల్లలు ముగ్గురూ గుర్తుకొచ్చేరు. ముఖ్యంగా, ఆ అందమైన బుజ్జి అతని మనంతా నిండిపోయి వున్నాడు. అతనికి ఏడుపు ముంచుకొస్తోంది. ఏం చేయడానికి తోచలేదు. కృష్ణమూర్తి ఆజ్ఞ ప్రకారం ఖాళీసీసాని తెచ్చి కృష్ణమూర్తి ముందుంచేడు.

ఆ సీసాలో కృష్ణమూర్తి విస్కీ పోసేడు. ఆ విస్కీపోసిన సీసాని వెంకుబాబు కిస్తూ అన్నాడు—

'ఇవి పాలు ! అండర్‌స్టాండ్... వెళ్ళు ... వెళ్ళి ఈ పాలు దానిచేత తాగించి ఏడుపునాపు వెళ్ళు.'

వెంకుబాబు సీసాని తీసుకున్నాడు—

'నిజమేసార్ ! తెల్లనివన్నీ పాలు నల్లనివన్నీ నీళ్ళు కానేకావు...ఇవిపాలే ! ... ఈ విస్కీ పాలని దానం చేస్తున్న మీరు మాత్రం దానకర్ణులు ... పరమభక్తశిఖామణులు ... ఆదర్శ గృహస్థులు. ఆ పిల్లచేత ఈ విస్కీని తాగించే దానికంటె, సముద్రంలో ఆ పిల్లను ముంచేయడమే మేలు ... మత్తులో వుండే మీరు నా చేత చేయించబోయే దుర్మార్గాన్ని సహించలేను. ఈ రాత్రంతా ఆ బిడ్డ నా దగ్గిరే వుంటుంది. నగరంలో ఈ రాత్రంతా పాలకోసం తిరుగుతాను. పాలు సంపాయించి, ఆ బిడ్డకిచ్చి తృప్తిపడతాను. ఈలోగా నీలవేణితో మీరు పాపం చేసుకోండి. వస్తాను' అనుకుంటూ వెంకుబాబు విస్కీ సీసాతో కదిలేడు.

నీలవేణి తన బిడ్డకోసం పెనుగులాడుతోంది. రాఘవ, శేషు ఆమె నక్కణ్నుంచి కదలనీడంలేదు. వెళ్ళిపోతున్న వెంకబాబుని మైకం కమ్మిన కళ్లతో చూసేడు కృష్ణమూర్తి !

చిత్రం !

వెంకుబాబు ఎవరోకాదు ... సాక్షాత్తు వేణుగోపాలస్వామి ... అతని చేతిలో వున్నది విస్కీసీసా కానేకాదు — వెన్నెల్లా హాయిగా నవ్వుతూన్న పసిబిడ్డ, అపరంజి బొమ్మ, ఆడపిల్ల !

వెంకబాబుని ఆగిపొమ్మని కేక పెట్టబోయేడు కృష్ణమూర్తి —

ఇంతలో ...

ఫోన్ మోగింది. బహుశా ఈ పిలుపు తనకోసమే కావచ్చు. ఇంట్లోంచి అన్నపూర్ణ చేస్తోంది కాబోలు ! కాదు కాదు ... పెదబాబు పిలుస్తున్నాడేమో ! ఏ ఖబురు చెబుతాడో ... ఏం వినవలసి వస్తుందో ...

'భగవంతుడా !' అనుకుంటూ, వణుకుతూన్న చేతుల్తో ఫోనెత్తేడు కృష్ణమూర్తి ! ●

విఘ్న రాజాయనమః !

కుడుము లుండ్రాళ్ళు పాయసం కూర్మిజేసి
పూలు ఫలములు పత్రులు పొందుపరచి
వినయముగ ధూప దీప నైవేద్యములను
పెట్టి పూజింతుమయ్య ఓ విఘ్నరాజ !

మూడు కోట్ల దేవతలును ముందు నీకు
పూజగావించి పనులకు పూనుకొంద్రు
గాన మేమెంత ! నిను గొల్వబూనకున్న
శాపగతిని బొందమె ? నీలాపనింద

సీత జాడను దెలియంగ సేతుగట్టు
ముందు, శ్రీరాముడే నిన్ను ముదము గొల్చె
ద్యూత క్రీడలో రాజ్యంబు దోచినపుడు
రణమునకు ముందు నిను ధర్మరాజు గొల్చె

అట్టి గణనాథ ! విఘ్నేశ ! అఖిల విజయ
మూషికము నెక్కి విహరించు ముదిత హృదయ
అక్రమార్గాలు ఆపదల్ అదుపుచేసి
మమ్ము కాపాడుము అనుగ్రహమ్ము తోడ.

— తమ్మిశెట్టి రామారావు